క్లుప్తంగా

తైక్వాండో ఉచిత శిక్షణ ప్రారంభం



ఆర్మూర్‌టౌన్‌: తైక్వాండో మార్షల్‌ ఆర్ట్‌ ఉచిత వేసవి శిక్షణ తరగతులు ప్రారంభమయ్యాయని గ్రాండ్‌ మాస్టర్‌ భోజన్న తెలిపారు. ఉదయం 6 నుంచి 7:15 వరకు మామిడిపల్లి చౌరస్తా వద్ద ప్రజ్ఞ ఐఐటీలో, సాయంత్రం 6 నుంచి 7:15 కమల నెహ్రూ కాలనీలోని ప్రాథమిక పాఠశాలలో ఉచిత శిక్షణ ఉంటుందన్నారు. ఆసక్తి గల వారు శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

డొంకేశ్వర్‌లో క్రికెట్‌ టోర్నమెంట్‌..



డొంకేశ్వర్‌: మండల కేంద్రంలో టెన్నిస్‌ బాల్‌, క్రికెట్‌ టోర్నమెంట్‌ను కాంగ్రెస్‌ పార్టీ ఆర్మూర్‌ నియోజకవర్గ ఇన్‌చార్జి వినయ్‌కుమార్‌ రెడ్డి బుధవారం ప్రారంభించారు. రోడ్డు ప్రమాదంలో మరణించిన బార్ల సాయికిరణ్‌ రెడ్డి జ్ఞాపకార్థంగా బ్రదర్స్‌ యూత్‌ ఆధ్వర్యంలో ఈ టోర్నమెంట్‌ నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా వినయ్‌ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై టాస్‌ వేశారు. అనంతరం ఆయన బ్యాటింగ్‌ చేశారు. సొసైటీ చైర్మన్‌ భరత్‌రెడ్డి, శ్యామ్‌గౌడ్‌, గోపిగౌడ్‌, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీలో చేరికలు



పెర్కిట్‌: ఆర్మూర్‌ మున్సిపల్‌ పరిధిలోని మామిడిపల్లికి చెందిన పలు యువజన సంఘాలకు చెందిన యువకులు బుధవారం బీజేపీలో చేరారు. మామిడిపల్లిలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పైడి రాకేశ్‌ రెడ్డి యువకులకు కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు యామాద్రి భాస్కర్‌, మాజీ మున్సిపల్‌ చైర్మన్‌ కంచెట్టి గంగాధర్‌, తరుణ్‌, వంశి, పోచంపాడ్‌ శ్రీను, ఫ్రెండ్స్‌ యూత్‌ అధ్యక్షుడు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో..



వేల్పూర్‌: మండలంలోని పచ్చల నడ్కుడ గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్‌ పార్టీ కార్యకర్తలు కాంగ్రెస్‌ పార్టీలో బుధవారం చేరారు. వీరికి పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి ముత్యాల సునీల్‌ కుమార్‌ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో రాష్ట్ర విత్తన అభివృద్ధి సంస్థ చైర్మన్‌ అన్వేష్‌ రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

వీరన్నగుట్టలో ఆరోగ్య పరీక్షలు



రెంజల్‌: మండలంలోని వీరన్నగుట్టలో సూర్య ఆరోగ్య సంస్థ ఆధ్వర్యంలో గ్రామస్తులకు బుధవారం ఉచితంగా బీపీ, షుగర్‌ పరీక్షలు నిర్వహించారు. సంస్థ ప్రతినిధి ఉదయ్‌ సూర్య భగవాన్‌, శ్రీనివాస్‌, ఉత్తమ్‌కుమార్‌, ప్రవీణ్‌, వివేకానంద, నరసింహారావు, ధనుంజయ్‌రెడ్డి, పోశెట్టి తదితరులు పాల్గొన్నారు.

నష్ట పరిహారాన్ని అందించాలి

నందిపేట్‌: మాయాపూర్‌లో ఆర్టీసీ బస్సు ఢీకొని రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన మేకల సాయిలు కుటుంబానికి ప్రభుత్వం నష్ట పరిహారాన్ని అందించాలని ప్రజాపంథా నాయకులు కె.గంగాధర్‌ బుధవారం డిమాండ్‌ చేశారు. ఉపాధి హామీ పని చేసుకుంటూ జీవించే బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు.

జాన్కంపేట్‌లో చర్చి వార్షికోత్సవం



వేల్పూర్‌: జాన్కంపేటలో ఉన్న ఇండిపెండెంట్‌ బాప్టిస్ట్‌ చర్చి వార్షికోత్సవాన్ని క్రైస్తవులు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఐబీసీ ప్రెసిడెంట్‌ రెవరెండ్‌ డాక్టర్‌ సాల్మన్‌ రాజ్‌ హాజరై దైవ సందేశం వినిపించారు. చిన్న పిల్లలు నృత్యాలు అలరించాయి. కార్యక్రమంలో స్థానిక పాస్టర్‌ ఎడ్ల నోవా, పాస్టర్లు, క్రైస్తవులు పాల్గొన్నారు.

సంతలో సౌకర్యాలు నిల్‌

- వేసవిలో తాగునీటికి కటకట
- మరుగుదొడ్లు లేక ఇబ్బందులు
- విలువైన సెల్‌ఫోన్ల దొంగతనాలు
- పట్టించుకోని అధికారులు



రోడ్డుపై నిలిచిన ఆటోలు



నందిపేటలో జరుగుతున్న సంత

నందిపేట్‌: మండల కేంద్రంలో నిర్వహిస్తున్న సంతలో సమస్యలు నెలకొన్నాయి. ప్రతి సోమవారం నిర్వహించే సంతకు చుట్టుపక్కలలోని సుమారు 60 గ్రామాల రైతులు, చిరు వ్యాపారులు ఈ సంతకు వస్తారు. అయితే సంతలో కనీసం తాగునీటి, మరుగుదొడ్ల సౌకర్యం లేకపోవడంతో సంతకు వచ్చే వినియోగదారులు, విక్రయదారులు ఇబ్బందులకు గురవుతున్నారు.

రూ. లక్షల్లో ఆదాయం..

ప్రతి ఏడాది తైబజార్‌ వేలం ద్వారా రూ. లక్షల్లో ఆదాయం సమకూరుతున్నా కనీస సదుపాయాలు కల్పించడం లేదు. దీనికి తోడు సంతలో రోజురోజుకు దొంగతనాలు పెరిగిపోతున్నాయి. ప్రతి సోమవారం నిర్వహించే సంతకు వచ్చే కొనుగోలుదారుల నుంచి సుమారు 20 సెల్‌ఫోన్లు, పర్సులు చోరీకి గురవుతున్నాయి. అసలే ఇరుకురోడ్డు ఆపై సంతలోకి కార్లు, ఆటోలు తీసుకు రావడంతో ట్రాఫిక్‌ సమస్య తీవ్రంగా నెలకొంటోంది. పోలీసుల పర్యవేక్షణ లేదు. సంతలో సమస్యలతో పాటు దొంగతనాలు, ట్రాఫిక్‌ సమస్యలను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

తాగునీటి సౌకర్యం కల్పిస్తున్నాం

నందిపేట అంగడి బజార్‌లో తాగునీటి సౌకర్యం కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నాం. ఇటీవల చలివేంద్ర ప్రారంభించాం. అలాగే మరుగుదొడ్లను అందుబాటులోకి తీసుకొస్తాం. ప్రజలకు ఇబ్బంది కలుగకుండా చర్యలు తీసుకుంటాం. – శ్రీనివాస్‌, ఎంపీడీవో, నందిపేట

దొంగతనాలు జరగకుండా చూస్తాం

సంతలో సెల్‌ఫోన్ల దొంగతనాలు జరగకుండా చర్యలు తీసుకుంటాం. సంతలో మఫ్టీలో పోలీసు సిబ్బందితో పహారా కాసి సెల్‌ఫోన్‌ దొంగలను పట్టుకుంటా. ప్రతి సోమవారం ప్రత్యేకంగా ట్రాఫిక్‌ నియంత్రణకు పోలీసు సిబ్బందిని ఏర్పాటు చేస్తాం. – రాహుల్‌, ఎస్సై, నందిపేట

పదవుల కోసం రాజకీయాల్లోకి రాలేదు

- ఎంపీ ధర్మపురి అర్వింద్‌



అయిలాపూర్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాకేశ్‌రెడ్డి

కమ్మర్‌పల్లి/ నందిపేట్‌/ పెర్కిట్‌/ భీమ్‌గల్‌/ బోధన్‌/ నవీపేట: పదవుల కోసం రాజకీయాల్లోకి రాలేదని, నరేంద్రమోదీ కోసం రాజకీయాల్లోకి వచ్చానని ఎంపీ అర్వింద్‌ అన్నారు. మండల కేంద్రంలో బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. జిల్లాకు మరో నవోదయ పాఠశాల తీసుకువస్తానని హామీ ఇచ్చారు. నాయకులు మల్లికార్జున్‌రెడ్డి, సంజీవ్‌ తదితరులు పాల్గొన్నారు. గ్రామాల్లో అభివృద్ధి పేరిట జరుగుతున్న ప్రతి పనిలో కేంద్రం వాటా ఉందని ఆర్మూర్‌ ఎమ్మెల్యే రాకేశ్‌రెడ్డి అన్నారు. నందిపేట మండలంలోని చింరాజ్‌పల్లి, అయిలాపూర్‌ గ్రామాల్లో ఉపాధి హామీ కూలీల వద్దకు వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు భూతం సాయరెడ్డి, ఎంపీటీసీ కొండూర్‌ రాజు, లక్కంపల్లి చిన్నయ్య, కంచెట్టి గంగాధర్‌, రమేశ్‌, భూపతి తదితరులు పాల్గొన్నారు. ఆర్మూర్‌ మండలం సుర్బిర్యాల్‌లో ఎమ్మెల్యే రాకేశ్‌ రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎన్నికల్లో బీజేపీని గెలిపించాలని కోరారు. భీమ్‌గల్‌ మండలంలోని బాబాపూర్‌లో కార్పొరేటర్‌ ఎర్రం సుధీర్‌ ఉపాధి కూలీల వద్దకు వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు గంగా స్వామి, కొట్టాల అశోక్‌, ప్రశాంత్‌, కార్యకర్తలు పాల్గొన్నారు. బోధన్‌ పట్టణంలోని 17వ వార్డులో బీజేపీ నాయకుడు గోపికిషన్‌ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. నాయకులు గౌతం గౌడ్‌, కస్పలింగం, లోకేష్‌ కుమార్‌, శంకర్‌, కిరణ్‌, ఆనంద్‌, గంగాధర్‌, దిగంబర్‌, బాలు, కార్యకర్తలు పాల్గొన్నారు. నవీపేట మండల కేంద్రంలో బీజేపీ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు గాండ్ల ప్రవీణ్‌, నవీన్‌, శ్రీనివాస్‌, మోహన్‌ తదితరులు పాల్గొన్నారు.

ఇస్సాపల్లి విద్యార్థుల ప్రతిభ

పెర్కిట్‌: పదో తరగతి ఫలితాల్లో ఉత్తమ జీపీఏ సాధించిన ఆర్మూర్‌ మండలం ఇస్సాపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులను ఇస్సాపల్లి చేయూత వెల్ఫేర్‌ అసోసియేషన్‌ ప్రతినిధులు బుధవారం ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు శ్రీనివాస్‌, రాజేశ్‌, జ్ఞానేశ్వర్‌, ఉపాధ్యాయులు జగదీశ్వర్‌, ఎస్‌వీ కృష్ణా రెడ్డి, జె కవిత, విద్యార్థులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌ హామీలను నమ్మొద్దు

- బీఆర్‌ఎస్‌ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌



పెగడపల్లిలో మాట్లాడుతున్న బాజిరెడ్డి గోవర్ధన్‌

బోధన్‌రూరల్‌/ బాల్కొండ/ వేల్పూర్‌: కాంగ్రెస్‌ పార్టీ మోసపూరిత హామీలను ప్రజలు నమ్మొద్దని బీఆర్‌ఎస్‌ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌ అన్నారు. బోధన్‌ మండలంలోని పెగడపల్లి, కల్దుర్కి గ్రామాల్లో బుధవారం రాత్రి ఎన్నికల ప్రచారంలో భాగంగా కార్నర్‌ మీటింగ్‌ నిర్వహించారు. మూడు నియోజకవర్గాల్లో గెలిచిన ఘనత నాదని, గెలిచినా, ఓడినా ప్రజలకు అందుబాటులో ఉంటానన్నారు. గత ఎంపీ ఎన్నికల్లో బీజేపీ, కాంగ్రెస్‌ ఒప్పందంలోనే ఎంపీ అర్వింద్‌కు కాంగ్రెస్‌ మద్దతు ఇచ్చిందన్నారు. ఎంపీగా అర్వింద్‌ జిల్లాకు చేసిందేమీ లేదన్నారు. కార్యక్రమంలో జడ్పీ చైర్మన్‌ దాదన్నగారి విఠల్‌ రావు, ఎన్‌డీసీసీబీ డైరెక్టర్‌ గిర్దావర్‌ గంగారెడ్డి, మాజీ ఎమ్మెల్యే సతీమణి అయేషా ఫాతిమా, నాయకులు సంజీవ్‌ కుమార్‌, వీఆర్‌ దేశాయి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ముప్కాల్‌ మండలం కొత్తపల్లి, రెంజర్ల, వేల్పూర్‌ మండలం మోతె, అక్లూరు గ్రామాల్లో బీఆర్‌ఎస్‌ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌కు మద్దతుగా బాల్కొండ ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మోస పూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్‌ పార్టీకి ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలన్నారు. కార్యక్రమంలో వైస్‌ ఎంపీపీ ఆకుల చిన్న రాజన్న, పార్టీ మండల అధ్యక్షుడు ముస్కు భూమేశ్వర్‌, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం

- గ్రామాల్లో ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్‌ నాయకులు



సిర్పూర్‌లో ప్రచారం చేస్తున్న వినయ్‌రెడ్డి

డొంకేశ్వర్‌/ నందిపేట్‌: కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యమని పలువురు కాంగ్రెస్‌ నాయకులు అన్నారు. డొంకేశ్వర్‌ మండలంలోని చిన్నయానం, జీజీ నడ్కుడ, అన్నారం, సిర్పూర్‌ గ్రామాల్లో పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి వినయ్‌కుమార్‌రెడ్డి బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎన్నికల్లో కాంగ్రెస్‌ పార్టీని గెలిపించాలని కోరారు. ఉపాధిహామీ కూలీలు పని చేస్తున్న చోటికి వెళ్లి ప్రచారం చేపట్టారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు దేగం గంగారెడ్డి, మండల అధ్యక్షుడు గొడిశరం భూమేశ్‌ రెడ్డి, లిఫ్ట్‌ చైర్మన్‌ భోజారెడ్డి, సొసైటీ చైర్మన్‌ భరత్‌రెడ్డి, నాయకులు గోపిగౌడ్‌, శ్యామ్‌గౌడ్‌, చందు, గణేశ్‌ గౌడ్‌, హరిదాస్‌ పాల్గొన్నారు. నందిపేట మండలంలోని బజార్‌ కొత్తూర్‌, మా యాపూర్‌, ఉమ్మెడ గ్రామాల్లో ఉపాధి హామీ కూలీల వద్దకు కాంగ్రెస్‌ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పెంట ఇంద్రుడు వెళ్లి పార్టీ నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు మంద మహిపాల్‌, మాజీ ఎంపీటీసీ దూడ వెంకటేశ్‌, ఇసూబ్‌, లక్ష్మీనారాయణ, మాన్పూర్‌ భూమేశ్‌, ముత్యం, కొత్తూర్‌ లక్ష్మీనారాయణ, గంగారెడ్డి, భూమేశ్‌, నక్కభోజన్న, ముత్యం, మన్నె సాగర్‌, తుక్కన్న, తోట మహేశ్‌, ఖదీర్‌ పాల్గొన్నారు.

ఉత్తమ విద్యార్థులకు సన్మానం



విద్యార్థులను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు



పొతంగల్‌లో..

రుద్రూర్‌: పదో తరగతి ఫలితాల్లో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. కోటగిరి మైనారిటీ రెసిడెన్షియల్‌ స్కూల్‌లో వంద శాతం ఫలితాలు రావడంపై ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తూ బుధవారం పాఠశాలలో అభినందన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి 9 జీపీఏ సాధించిన విద్యార్థులను సన్మానించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం బషీరుద్దీన్‌, మైనారిటీ రెసిడెన్షియల్‌ జూనియర్‌ కళాశాల ప్రిన్సిపాల్‌ మహమ్మద్‌ ముబీన్‌, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పొతంగల్‌లో..

పొతంగల్‌ మండల కేంద్రంలోని హైస్కూల్‌లో 9.5 జీపీఏ సాధించి మండల టాపర్‌గా నిలిచిన నవనీత, డి. గంగామణిని ఉపాధ్యాయులు సన్మానించారు. కార్యక్రమంలో పీఆర్టీయూ మండల అధ్యక్షుడు సూదం వెంకటేశ్‌, హెచ్‌ఎం డి. సాయిలు, సీఆర్పీలు రమేశ్‌, హన్మంత్‌ రావు, కోటగిరి ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం గంట్ల గంగాధర్‌, రిటైర్డ్‌ టీచర్‌ విఠల్‌, శంకర్‌ తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన ఎన్‌ఎస్‌ఎస్‌ శిబిరం

రుద్రూర్‌: మండలంలోని రాయకూర్‌లో ఆహార శాస్త్ర సాంకేతిక విజ్ఞాన కళాశాల ఆధ్వర్యంలో వారం రోజులుగా నిర్వహిస్తున్న ఎన్‌ఎస్‌ఎస్‌ శిబిరం బుధవారం ముగిసింది. ఈ సందర్భంగా ప్రోగ్రాం కో–ఆర్డినేటర్లు మాట్లాడుతూ.. వారం రోజుల పాటు వలంటీర్లుగా విద్యార్థులు చేపట్టిన కార్యక్రమాలు వివరించారు. అనంతరం విద్యార్థులు చేసిన నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది. కార్యక్రమంలో సర్పంచ్‌ గంగారాం, ఫుడ్‌ సైన్స్‌ టెక్నాలజీ కళాశాల అసోసియేట్‌ డీన్‌ కల్పన, వ్యవసాయ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్‌ జల్ల సత్యనారాయణ, ప్రోగ్రాం కో–ఆర్డినేటర్లు సమీన్‌, సాయి ప్రసాద్‌ పాల్గొన్నారు.



కార్యక్రమానికి హాజరైన అధ్యాపకులు, విద్యార్థులు

నిరుపేదలకు దుస్తుల పంపిణీ



నందిపేట్‌: మండలంలో ఎలాంటి ఆదరణలేని నిరుపేదలకు, యాచకులకు అమ్మ నాన్న ఫౌండేషన్‌ ఆధ్వర్యంలో బుధవారం దుస్తులను పంపిణీ చేశారు. 15 మంది నిరుపేదలకు దుస్తులు అందించినట్లు చైర్మన్‌ ఆంజనేయులు తెలిపారు.

ఘనంగా కార్మిక దినోత్సవం

- వాడవాడలా రెపరెపలాడిన కార్మిక జెండా
- కార్మికులను సన్మానించిన నాయకులు



కోటగిరిలో కార్మిక జెండాను ఎగుర వేస్తున్న సీపీఐ నాయకులు



పోచంపాడ్‌లో జెండాను ఎగుర వేస్తున్న కార్మికులు



కోటగిరిలో కార్మికులను సన్మానిస్తున్న అభయహస్తం ఫౌండేషన్‌ సభ్యులు

సాక్షి, నెట్‌వర్క్‌: ఆర్మూర్‌, బాల్కొండ, బోధన్‌ నియోజకవర్గాల్లో మేడే వేడుకలను కార్మిక సంఘాల నాయకులు, కార్మికులు బుధవారం ఘనంగా నిర్వహించారు. పలుచోట్ల కార్మిక జెండాలను నాయకులు ఎగురవేశారు. మేడే పోరాట స్ఫూర్తితో త్యాగాలు, పోరాటాల ద్వారా సాధించుకున్న కార్మిక చట్టాలు, హక్కులను రక్షించుకునేందుకు నిరంతరం పోరాటం కొనసాగిస్తామని వామపక్ష, విప్లవ కమ్యూనిస్టు పార్టీలు, కార్మిక సంఘాల నాయకులు అన్నారు. జీపీ కార్మికులు, సిబ్బందిని పలు పార్టీల నాయకులు, స్వచ్ఛంద సంస్థల సభ్యులు సన్మానించారు. పలు చోట్ల మేడే వేడుకల గురించి కార్మిక సంఘాల నాయకులు ఉపాధి హామీ కూలీలకు వివరించారు.



రుద్రూర్‌లో..



ఎడపల్లి మండలం జంలంలో..



మాక్లూర్‌లో జెండా ఎగరవేస్తున్న నాయకులు



వేల్పూర్‌ మండలం రామన్నపేటలో ర్యాలీ నిర్వహిస్తున్న కార్మికులు



నందిపేటలో మాట్లాడుతున్న నాయకులు



ఆర్మూర్‌ సీపీఎం ఆధ్వర్యంలో..



రెంజల్‌ మండలం తాడ్‌బిలోలిలో..



బోధన్‌లో జెండాను ఆవిష్కరిస్తున్న పుట్ట వరదయ్య



కార్మికులను సన్మానిస్తున్న జీజీ ఫౌండేషన్‌ సభ్యులు

బుద్దె రాజేశ్వర్‌ కుటుంబానికి ఎంపీ పరామర్శ



రాజేశ్వర్‌ కుటుంబీకులను పరామర్శిస్తున్న ఎంపీ అర్వింద్‌



నివాళులర్పిస్తున్న బాజిరెడ్డి గోవర్ధన్‌

బోధన్‌: సాలూర మండల కేంద్రానికి చెందిన సీనియర్‌ నాయకుడు, బోధన్‌ ఎంపీపీ బుద్దె సావిత్రి భర్త రాజేశ్వర్‌ ఇటీవల గుండె పోటుతో మరణించారు. బుధవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా సాలూర గ్రామానికి వచ్చిన బీజేపీ ఎంపీ అభ్యర్థి, ఎంపీ అర్వింద్‌ సభ అనంతరం రాజేశ్వర్‌ నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ముందుగా రాజేశ్వర్‌ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పార్టీ రాష్ట్ర నాయకులు మేడపాటి ప్రకాశ్‌రెడ్డి, వడ్డిమోహన్‌ రెడ్డి, గ్రామ నాయకులు ఉన్నారు.

బాజిరెడ్డి గోవర్ధన్‌..

బోధన్‌: సాలూర మండల కేంద్రానికి చెందిన సీనియర్‌ నాయకుడు, బోధన్‌ ఎంపీపీ బుద్దె సావిత్రి భర్త రాజేశ్వర్‌ ఇటీవల గుండె పోటుతో మృతి చెందడంతో కుటుంబీకులను బీఆర్‌ఎస్‌ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌ బుధవారం పరామర్శించారు. రాజేశ్వర్‌ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మాజీ ఎమ్మెల్సీ వీజీగౌడ్‌, మాజీ ఎమ్మెల్యే షకీల్‌ సతీమణి అయేషా ఫాతిమా, నాయకులు గిర్దావర్‌ గంగారెడ్డి, రవి కిరణ్‌ ఉన్నారు.

బస్‌ షెల్టర్ల ప్రారంభం



బస్‌ షెల్టర్‌ను ప్రారంభిస్తున్న లయన్స్‌ డిస్ట్రిక్ట్‌ గవర్నర్‌

రెంజల్‌: లయన్స్‌ క్లబ్‌ ఆఫ్‌ నిజామాబాద్‌ సహారా ఆధ్వర్యంలో నిర్మించిన బస్‌ షెల్టర్లను లయన్స్‌ డిస్ట్రిక్ట్‌ గవర్నర్‌ లక్ష్మి బుధవారం ప్రారంభించారు. మండలంలోని తహసీల్‌ కార్యాలయం ఎదుట, వీరన్నగుట్టలో ఇటీవల నిర్మించిన బస్‌ షెల్టర్లను ప్రారంభించారు. కార్యక్రమంలో కాంగ్రెస్‌ నాయకులు మొబిన్‌ఖాన్‌, నాగభూషణంరెడ్డి, సాయరెడ్డి, సాయిబాబాగౌడ్‌, దాత ఉదయ్‌ సూర్య భగవాన్‌, లయన్స్‌ ప్రతినిధులు పాల్గొన్నారు.

సినిమాలు తెలుగు/హిందీ/ఇంగ్లిష్‌



పీవీఆర్‌ మల్టీప్లెక్స్‌(ఆర్మూర్‌)

స్క్రీన్‌-1 – రత్నం (తెలుగు)- 12.30, 06.45, 10.10 టిల్లు స్క్వేర్‌ - 3.40.

స్క్రీన్‌-2 – ప్రేమికుడు - 12.15; మంజుమ్మల్‌ బాయ్స్‌ - 03.45; టిల్లు స్క్వేర్‌ - 6.45, 9.45

స్క్రీన్‌-3 – వకీల్‌సాబ్‌- 11.15, 2.35, 6.05, 9.15

స్క్రీన్‌-4 – మంజుమ్మల్‌ బాయ్స్‌ (తెలుగు)- 11.30, 9.30; ప్రేమికుడు - 02.30, 6.00